# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ.కామ్

గురువారం
08.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190



# పురపోరుకు సిద్ధం

## శరవేగంగా సన్నాహాలు

- ఈనెల మూడోవారంలో షెడ్యూల్
- ఫిబ్రవరిలో ఎన్నికలు

16






తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. అందుకోసం బుధ వారం జిల్లా కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనవరి12వ తేదీలోపు ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించిం ది. అలాగే జనవరి 13వ తేదీన టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చే సింది.


# గుండెపోటు కన్నా కాలుష్యంతోనే అధిక మరణాలు

ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డీ నాగేశ్వర్‌రెడ్డి

పరిశోధనలు కొత్త యుగానికి నాంది

ఐఎల్‌హెచ్ డైరెక్టర్ వెర్నర్ సీగర్

ఐఐటీహెచ్‌లో దేశంలోనే తొలి ఊపిరితిత్తుల పరిశోధన కేంద్రం ప్రారంభం




**కంది, జనవరి 7:** గుండెపోటు కన్నా కాలుష్యం వల్లే అధిక మరణాలు సంభవిస్తున్నాయని.. రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యం దేశానికే ప్రమాదకరమని ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డీ నాగేశ్వర్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితుల్లో ఊపిరితిత్తుల ఆరోగ్యంపై దృష్టిసారించడం అత్యవసరమని, ఈ రంగంలో విస్తృత పరిశోధనలు చేయాల్సి ఉన్నదని చెప్పారు. సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో దేశంలోనే తొలి ఊపిరితిత్తుల ఆరోగ్యానికి సంబంధించిన బయో ఇంజినీరింగ్ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఐఐటీ హైదరాబాద్–జర్మనీకి చెందిన ఇనిస్టిట్యూట్ ఫర్ లంగ్ హెల్త్ (ఐఎల్‌హెచ్)లు సంయుక్తంగా ఈ పరిశోధనలు నిర్వహించనుండగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డీ నాగేశ్వర్‌రెడ్డి, ఐఎల్‌హెచ్(జర్మనీ) డైరెక్టర్ ప్రొఫెసర్ వెర్నర్ సీగర్, ఐఐటీహెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి పాల్గొన్నారు. ఐఎల్‌హెచ్‌తో కలిసి ఐఐటీహెచ్‌లో క్లినికల్ పరిశోధనలు చేయడం రోగులకు ప్రయోజకరమని నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. మరో 3–4 ఏండ్లలో ఫలితాలు అందు తాయని పేర్కొన్నారు.



## 19న మేడారానికి సీఎం రేవంత్ రెడ్డి

జనవరి 28 నుండి 31 వరకు మహా జాతర

మేడారం జాతర ఈనెల 28 నుండి 31 వ తేదీల వరకు జరుగుతుందని మంత్రి పొంగులేటి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 19వ తేదీన ఉదయం ఆలయ పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.

14

## ఏప్రిల్ 1 నుంచి జనగణన

సెప్టెంబర్ 30 వరకు హౌస్ లిస్టింగ్

15 రోజుల ముందు సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు అవకాశం

కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్



జనాభా లెక్కలు, 2027 తొలి దశ ( హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ) ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జరుగుతుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీని కోసం ప్రతి రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతం 30 రోజుల గడువును ప్రకటిస్తాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

15

## చిత్తుగా ఓడిన దక్షిణాఫ్రికా

### క్లీన్ స్వీప్ చేసిన భారత్




దక్షిణాఫ్రికా అండర్-19 జట్టుతో మూడు వన్డేల సిరీస్‌ను యువ భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. బుధవారం జరిగిన చివరి వన్డేలో టీమిండియా 233 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. భారత్ ఓపెనర్లు శతకాలతో చెలరేగడంతో సఫారీ జట్టు ముందు భారత్ భారీ టార్గెట్ ఉంచింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 393 పరుగులు చేసింది. కెప్టెన్ వైభవ్ సూర్యవంశీ (127) మరోసారి విధ్వంకర ఇన్నింగ్స్ ఆడి సూపర్ సెంచరీ సాధించాడు. అలానే మరో ఓపెనర్ ఆరోన్ జార్జ్ (118) కూడా శతకం బాదాడు.

15

# ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి**

వాస్తవం : గోదావరిఖని



రామగుండం 30 వ డివిజన్ ప్రశర్ నగర్‌కు చెందిన మెదరి గణేష్,మెదరి శివ,మెదరి నరేష్‌లు హై టన్షన్ కరెంట్ తీగలు తగిలి అనారోగ్యం చెందిన కుటుంబాలకు బీ.ఆర్. ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాళ్ల హరీష్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ భాదితులకు దురదృష్టవశాత్తు కరెంటు షాక్ తగలడం బాధా కరమణి,అలాగే వారికి బీ.ఆర్. ఎస్ పార్టీ తరుపున,హరీష్ రెడ్డి ఫౌండేషన్ తరుపున అండగా ఉంటామని,అలాగే రామగుండం నియోజకవర్గంలో ప్రజలకు కష్టసుఖాల్లో ఎల్లవేళలా బీ.ఆర్.ఎస్ శ్రేణులు, హరీష్ రెడ్డి ఫౌండేషన్ తరుపున భరోసా గా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర నాయకులు,రామగుండం నియోజకవర్గం మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా,బూరుగు వంశీకృష్ణ, తన్నీరు రాకేష్, ఈదునూరి శంకర్,మడిశెట్టి రవి,అల్లి గణేష్,కొండా సురేష్, అనిత,మంగ,దిలకళ రూత,రామ గిరి రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు

# మాగాణికి జలకళ - రైతన్న కళ్లలో ఆనందహేల

**తుంగతుర్తి పంటలకు జీవం పోసిన బయ్యన్న వాగు**

**ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే మందుల సామేలు**

**చివరి ఆయకట్టు వరకు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి**

వాస్తవం : తుంగతుర్తి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. ఎండిపోతున్న పంటలకు జీవం పోసేలా, రైతుల మోముల్లో చిరునవ్వులు పూయిస్తూ బయ్యన్న వాగు స్టేజ్-2 ద్వారా ఎస్సారెస్పీ కాలువ నుంచి సాగునీటిని అధికారికంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు నీటిని విడుదల చేసి రైతులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కేవలం నీటిని విడుదల చేయడమే కాకుండా, నియోజకవర్గంలోని చివరి ఎకరం వరకు నీరు పారేలా చూడాలని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.పంటల సాగుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు.సరైన సమయానికి సాగునీరు విడుదల కావడంతో నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు నీటి కోసం ఎదురు చూసిన తమ పంటలకు ఎస్సారెస్పీ జలాలు రావడంతో పంటలపై ఆశలు చిగురించాయని రైతులు పేర్కొన్నారు. నీటి విడుదలతో పొలాలకు కొత్త కళ వచ్చిందని, తమ కష్టాలు తీరాయని ఆనందం వ్యక్తం చేశారు

# రామగుండం కార్పొరేషన్ ఎన్నికల బరిలో యువ నేత

**ఒక్కసారి అవకాశం ఇవ్వండి**

**అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా**

**57వ డివిజన్ అభ్యర్థి బూరుగు వంశీకృష్ణ**

**వాస్తవం : గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్ తనకు కుటుంబంలాంటిదని,ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండడమే తన జీవన విధానమని 57వ డివిజన్ అభ్యర్థి బూరుగు వంశీకృష్ణ అన్నారు. మాటలకే పరిమితం కాకుండా, ప్రజలకు చేసే సేవే తన రాజకీయ పునాదని ఆయన పేర్కొన్నారు. డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించడం,తాగునీటి సమస్యలు, నిరుద్యోగం రూపుమాపడం,ఉపాధి కల్పన,డివిజన్లో డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి,మహిళ సంక్షమ అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.అలాగే అభివృద్ధిలో మహిళలు, యువతకు అవకాశాలు కల్పించ డం,పేదల సమస్యలపై తక్షణ స్పందన తన ప్రధాన ప్రాధాన్యాలని ఆయన స్పష్టం చేశారు. డివిజన్‌లో ఏ సమస్య తలెత్తినా ప్రజల దగ్గరకే వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు.వృద్ధులు గౌరవంగా జీవించాలి, మహిళలు భద్రంగా ఉండాలి, యువతకు సరైన మార్గదర్శనం ఉండాలి,పేద కుటుంబాలకు అండగా నిలవాలి అనే ఆలోచనతోనే ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 57వ డివిజన్ నుండి బరిలోకి దిగుతున్నట్లు బూరుగు వంశీకృష్ణ తెలిపారు.ప్రజల నమ్మకమే తన బలమని, ప్రజల ఆశీస్సులు, సహకారంతో విజయం సాధించి డివిజన్ అభివృద్ధికి నిజాయితీగా పని చేస్తానని ఆయన మాటిచ్చారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల ప్రకటనల కోసం సంప్రదించండి 8074124190




**కుడిచీర గ్రామంలో పారిశుద్ధ్య పనులపై**

# దృష్టి పెట్టిన నాల్గవ వార్డ్ మెంబర్

**మా వార్డులో నాపై నమ్మకం పెట్టి గెలిపించినందుకు నా బాధ్యత నిర్వహిస్తున్నా : అనిత, పండరి**



**వాస్తవం : మద్నూర్**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో కొడిచిర గ్రామంలో4 వార్డులో గ్రామ పంచాయతీలో గల పలు వార్డులలో ఉన్న మురికి కాల్వల మరియు చెత్తను పరిస్థితిని పరిశీలిం చడం జరిగిందని పేరుకుపోయిన మురికిని తొలగించుట కొరకై పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని వార్డ్ సభ్యురాలు అనిత పండరి తెలియజేశారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తో పాటు పరిశుద్ధ కార్మికులు తదితరులు ఉన్నారు.

## ప్రజాబాటతో విద్యుత్ సమస్యల పరిష్కారం



**వాస్తవం : కాటారం**

కాటారం మండలం లో గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ధన్వాడ, దామెరకుంట గ్రామాల్లో చేపట్టారు.కార్యక్రమంలో కాటారం విద్యుత్ శాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ బి. రమేష్, సహాయ ఇంజనీర్ బి. ఉపేందర్‌తో పాటు శాఖ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరా,ట్రాన్స్‌ఫార్మర్లు, తక్కువ వోల్టేజ్,తీగల సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామ ప్రజలు తెలియజేసిన సమస్యలను నమోదు చేసి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు




**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

నిషేధిత చైనా మాంజాను వ్యాపారులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేసేవారు చైనామాంజాను వినియోగించవద్దని, మామూలు దారం ను పతంగులు ఎగురవేయడానికి వినియోగించాలన్నారు.ఎవరైనా నిషేధిత మాంజాను విక్రయిస్తే వారి వివరాలు తెలియజేయాల్సిందిగా కోరారు.నిషేధిత మాంజా దారం వినియోగించడం వల్ల జంతువులు, పక్షులు, మనుషులు కూడా గాయపడిన సంఘటనలు లేకపోలేదని అన్నారు. చైనా మాంజాను, విక్రయించిన కొనుగోలు చేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి వేడుకలను ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

### పట్టాదారు పాస్ బుక్కు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా

# వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**భూమి రిజిస్ట్రేషన్ అయ్యి ఐదు నెలలు అవుతున్న భూ హక్కుదారులకు అందని పట్టాదారు పాస్ బుక్**

**దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పట్టాదారు పాసుబుక్కులు అందించాలి**

**మాదిగ జన సమితి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్**



వాస్తవం : గోదావరిఖని

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో పట్టాదారు పాస్ బుక్,అందక ప్రభుత్వ నుంచే రావలసిన,రైతు బీమా,రైతు భరోసా,పీఎం కిసాన్, డబ్బులు కోల్పోతున్నరానిమాదిగ జన చైతన్య సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్,డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వము రైతులను దేవుళ్లుగా చెప్పి,రైతే,ఈ దేశానికి వెన్నుముక్కలనే చెబుతూ,రైతుల కష్టాలను మాత్రం ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని రైతులాకు కొత్తగా పట్టా పాస్ బుక్కులు తమ పేర్ల నుండి వేరే వాళ్ళ పేర్లకు మార్పు ఇచ్చిన తర్వాత ఐదు,ఆరు,నెలలు గడిచినా కూడా పట్టా పాసుబుక్కులు,రైతులకు రాక రైతు బీమా కానీ,రైతు భరోసా కానీ,నిధులు అందక తీవ్రంగా ఇబ్బంది అవుతున్న, పట్టా బుక్కుపై,రైతులు లోను తీసుకుందామని బ్యాంకర్ల దగ్గరకు,వెళ్తే బ్యాంకర్లు ఒరిజినల్ పాసుబు క్,ఉంటేనే రుణాలు మంజూరు చేస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేకమైన చొరవ తీసుకొని త్వరగా జారీ చేసే విధంగా వ్యవసాయశాఖ సంబందింత,అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుచున్నాము, పట్టా పాస్ బుక్కులను విడుదల చేయాలని రైతులుకోరుకుంటున్నారు.

## మందమర్రిలో ఆర్టీసీ బస్‌ని ప్రారంభించిన మంత్రి వివేక్

**మందమర్రి వయా రామకృష్ణపూర్ ..మంచిర్యాల మధ్య ప్రయాణ సౌకర్యం మెరుగుదల**





మంచిర్యాల : మందమర్రి

పట్టణంలోని మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్‌కు అన్ని బస్సులు వచ్చేలా చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తానని రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. బుధవారం పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ లో మందమర్రి మార్కెట్ నుండి మంచిర్యాల వయా రామకృష్ణాపూర్ షటిల్ బస్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణం నుండి మంచిర్యాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ నుండి మంచిర్యాల వయా రామకృష్ణాపూర్ షటిల్ బస్సును ప్రారంభించడం జరిగిందని, దీంతో సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న పట్టణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. త్వరలోనే మరిన్ని బస్సు సర్వీసులు ప్రారంభించి పట్టణ ప్రజలకు ఆర్టీసీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తానన్నారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం మెరుగు పరిచి ఆర్టీసీ సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మంచిర్యాల డీసీపీ భాస్కరరావు, మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి ప్రభుత్వం మా ప్రజా ప్రభుత్వం

### మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు



వాస్తవం : అందోల్

గరీబి హటావో ఇందిరాగాంధీ ప్రభుత్వం నుండి నేటి వరకు కాంగ్రెస ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమేనని ఇది ప్రజా ప్రభుత్వమని ఆందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ మా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు ల కోసం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెడుతుందన్నారు, రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయడం గర్హనీ యమన్నారు. రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పా టు చేయడం మా కాంగ్రెస్ ప్రభుత్వ నీకే దక్కుతుంద న్నారు. వ్యవసాయ క్షత్రం పర్యటనలు క్షత్ర సమావేశాలు ఏర్పాటు చేస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతుల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం పని చేస్తుందని కొనియాడారు.ఇదిలా ఉండగా మా గురువు గారైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా రాష్ట్రంలోని ప్రజల్లో సుఖ సంతోషాలతో ఉండాలని ఏ రోగాలు లేకుండా ఆయురారోగ్యాలతో ఉండాలనే ఉద్దేశంతో వైద్య రంగాన్ని పేదలకు అందే విధంగా ఎన్నో వైద్య సేవలు అందిస్తున్నారు. పేదింటి ప్రజలు కూడా కార్పొరేట్ వైద్యం అందుకునే విధంగా మా దామన్న చేసి చూపిస్తున్నారు అన్నారు.ఇంకా మూడేళ్లలో వైద్య రంగంలో ఎన్నో మార్పులు చేసి పేదలకు వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. ఇప్పటికే ఆందోల్ ప్రాంతంలో కార్పొరేటర్ వైద్యానికి అనుగుణంగా 150 పడకల ఆస్పత్రిని యుద్ధ ప్రాతిపదికన ని ర్మింపజేస్తున్నారన్నారు. పక్కనే నర్సింగ్ కళాశాల, ఇలా వైద్య రంగానికి పెద్ద పీట వేయడంలో మా మంత్రికి సాటి లేదన్నారు.అలాగే జేఎన్టీయూ క్యాంపస్ని యూని వర్సిటీగా మార్చడం కోసం ప్రయత్నం చేస్తున్న మంత్రి ప్రయత్నం ఫలిస్తే ఇదొక చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు.ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని మా సీఎం,మంత్రులు,నిలబెట్టుకుంటున్నారన్నారు.

### ఆర్.జి.త్రీ ఏరియా జనరల్ మేనేజర్గా

## బాధ్యతలను చేపట్టిన ఎస్.మధుసూదన్



వాస్తవం : రామగిరి

సింగరేణి సంస్థ రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్గా బుధవారం ఎస్.మధుసూదన్ పదవీ బాధ్యతలను చేపట్టారు.వారికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు,అధికారులు,ఉద్యోగులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రస్తుతం రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్.మధుసూదన్ బదిలీపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్గా వచ్చారు.వారు మాట్లాడుతూ అందరం సమిష్టి కృషితో విధులు నిర్వహిస్తు భద్రత,నాణ్యతతో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు.

### శివరాత్రిలోగా జంక్షన్

## అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రగుడు జంక్షన్ అభివృద్ధి పనుల పరిశీలన**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రానున్న శివరాత్రిలోగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.రూ.3 కోట్ల 10 లక్షలతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు కొనసాగుతుండగా,ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. జంక్షన్ సుందరీకరణ, గ్రీనరీ, డివైడర్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్ల పనులు కొనసాగిస్తున్నారు. ఆయా పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, రానున్న మహా శివరాత్రి వేడుకలకు సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో మున్సిపల్ డీఈఈ వాణి, ఏఈ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# పాఠశాలలో గ్రంథాలయం విద్యార్థులకు వరం

### ఎంఈఓ సైదులు, సర్పంచ్ రజిత
### కల్తీ లేని ఆహారంతోనే ఆరోగ్యం
### పాఠశాలలో అదిరిన ఫుడ్ ఫెస్టివల్





వాస్తవం : జగదేవపూర్

పాఠశాలలో గ్రంథాలయం పిల్లలకు వరమని ఏంఈఓ సైదులు, సర్పంచ్ రజిత పరశురామ్ అన్నారు. బుధవారం జగదేవపూర్ మండలం తిగుల్ ప్రాథమిక పాఠశాలలో రూమ్ టూ రీడ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న పిల్లలతోనే ప్రపంచ మార్పు మొదలవుతుందని, చదవడం అలవాటు చేసేవే కథల పుస్తకాలు అని అన్నారు. పుస్తకం చేతిలో ఉంటే ప్రపంచమే మన చెంత ఉన్నట్లు అని పుస్తకం మంచి మిత్రుడు అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికళ మాట్లాడుతూ రూమ్ టూ రీడ్ వారు మా పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని,సుమారు ఆరు వందల పుస్తకాలు మరియు కూర్చొని చదువుకోవడానికి కావాల్సిన బల్లలు కార్పెట్స్ ఇచ్చి, గదిని చిత్రాలతో పెయింటింగ్ వేసి గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఒకటో తరగతి పిల్లల తల్లిదండ్రులకు రోజూ వారి దినచర్య కాలండర్స్ ఇచ్చి పిల్లల్ని రోజూ ఇంటివద్ద ఎలా చదివించాలో రూమ్ టు రీడ్ కో ఆర్డినేటర్ భవానీ వివరించారు. అలాగే ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను వండుకొని పాఠశాలకు తీసుకువచ్చారు. విద్యార్థులు తీసుకవచ్చిన ఆహార పదార్థాలను ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు కలిసి పరిశీలించి తిని రుచిచూసారు. కల్తీ లేని ఆహారాన్ని తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని ఎంఈఓ సైదులు వివరించారు. అనంతరం నూతన సర్పంచ్ రజితకు, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి, వార్డు సభ్యులు మల్లేశంకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికళ, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పిఏసీఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనకయ్య,పాఠశాల ఉపాధ్యాయులు సత్తయ్య,భాస్కర్,నాగరాజు,తరుణశ్రీ, నవిత,బాల్ రెడ్డి,అమృతమ్మ, వార్డు సభ్యులు మల్లేశం, నీరజ,అశ్విని,వివిధ పార్టీల నాయకులు కర్ణాకర్, బిక్షపతి, భూమయ్య,ఎల్లారెడ్డి,కర్ణాకర్ రెడ్డి,యాదగిరి, నాగరాజు,దయానంద్ రెడ్డి,ఆంజనేయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఉద్యాన ఉత్సవ్‌కు తరలి వెళ్లిన రైతులు




వాస్తవం : జగదేవపూర్

సికింద్రాబాద్ లోని బొల్లారంలో రాష్ట్రపతి నిలయం నందు ఈనెల 3 తేదీ నుండి 11 తేది వరకు జరుగుతున్న ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమమును ప్రత్యక్షంగా వీక్షంచేందుకు మండలం నుండి బుధవారం 20 మంది ఉద్యాన రైతులు తరలి వెళ్లినట్లు మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పూల, ఉద్యాన పంటల ఎగ్జిబిషన్ ను తిలకించి ధ్యాన పంటల్లో వచ్చిన అధునాతన పద్ధతుల గురించి తెలుసుకోవచ్చు అని అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలంటే ఉద్యాన పంటల వైపు మొగ్గ చూపాలని అన్నారు. తరలి వెళ్లిన వారిలో ఆయా గ్రామాల ఉద్యాన రైతులు తదితరులు ఉన్నారు.

### నిరుపేదల వైద్యానికి
## సీఎంఆర్ ఎఫ్ భరోసా



హత్నూర : వాస్తవం

సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరమని స్థానిక ఎమ్మెల్యే సునితాలక్ష్మరెడ్డి చెప్పారు,అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కొంత బాసటగా నిలుస్తాయని ఆమె అన్నారు,అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా హత్నూర మండలం, సికింద్లాపూర్ గ్రామానికి చెందిన.కొన్యాల సుజాత వైఫ్ ఆఫ్ పాపయ్య మంజూరైనా చెక్కు రూపాయలు 52,500,యాభై రెండు వేయిల ఐదు వందల, లబ్ధిదారునీ కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మరెడ్డి అందజేశారు, సర్పంచ్ రామని సురేఖ ఎల్లయ్య, మాజీ సర్పంచ్ మాయిని శ్రీకాంత్, మాజీ సర్పంచ్ బచ్చన్నగారి మాణిక్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొడిపల్లి యాదగిరి,చిట్టుకుల రామగౌడ్,మాయిని వీరేందర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### హీటర్ అందించిన కలెక్టర్‌కు
### ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినులు

వాస్తవం : పెద్దపల్లి

బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెరుగుతున్న చలి తీవ్రత నేపథ్యంలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా అందించిన 5 వేల లీటర్ల సామర్థ్యం గల హీట్ పంప్ సరిగ్గా పని చేస్తుందా,పిల్లలకు ఉపయోగపడుతుందా అనే వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.అర్ధ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఎల్లా చదువుతున్నారు,పిల్లలకు స్టడీ అవర్స్ సరిగా జరుగుతున్నాయా వంటి వివరాలను ఆరా తీశారు.10వ తరగతి,ఇంటర్ విద్యార్థినులు బాగా చదువుకోవాలని,ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు.పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంచి నాణ్యమైన ఆహారం అందించాలని,



గురుకులం లోని వంటశాల ను పరిశీలించిన కలెక్టర్ కూరగాయలు పండ్లు,పాలు,సన్న బియ్యం ఇతర పదార్థాలు సరిగ్గా సరఫరా అవుతున్నాయా వివరాలు తెలుసుకున్నారు.పిల్లలకు తాజా కూరగాయలు మాత్రమే ఆహారంలో వినియోగించాలని,స్టోర్ చేసిన ఆహారం పిల్లలకు అందించ వద్దని ఎప్పటికప్పుడు వేడివేడిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలకు 5000 లీటర్ల హీటర్ అందించినందుకు విద్యార్థులు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ హూండీ ఆదాయం 7.18లక్షలు

వాస్తవం : జగదేవపూర్

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయ హూండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. అమ్మవారికి భక్తులు వివిధ కనుకల రూపంలో హూండీలో డబ్బులు వేసి ముడుపులు చెల్లించుకున్నారు. అమ్మవారికి 88 రోజులకు గాను రూ.7,18,878 నగదు హూండీ ద్వారా ఆదాయం సమకురినట్లు దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ ఇన్ స్పెక్టర్ విజయలక్ష్మ,ఈవో రవి కుమార్‌లు తెలిపారు.అమ్మవారికి కానుకలు రూపంలో వచ్చిన ఆదాయంను అమ్మవారి ఆలయ ఖాతాలో జమ చెయనున్నట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో అమ్మవారి జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ తాజా మాజీ చైర్మన్ అనుగీత, సర్పంచ్ సంధ్య శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రజీత రమేష్, మాజీ చైర్మన్ లక్ష్మ



నర్సింహా రెడ్డి,ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి, కనకయ్య,పూజారులు మల్లయ్య,లక్ష్మణ్,కొండయ్య,తిరుపతి, గోవర్ధన్ ఉన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

### సర్పంచ్ రమాదేవి

### పాఠశాలకు చలన ఆటవస్తువులు బహుకరణ

**వాస్తవం : అడ్డగూడూరు**







క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటు నందిస్తాయి అని సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి అన్నారు. బుధవారంమండల పరిధిలోని లక్ష్మదేవికాల్వ గ్రామంలోని ప్రాధమిక పాఠశాలకు ఆరవ వార్డు సభ్యురాలు కేసారపు సునిత ఆంజనేయులు అల్లుడు కూతురు కోనేటి ప్రదీప్ మనూష లక్షరూపాయల వ్యయంతో పిల్లలకు చలన ఆట వస్తువులు జారుడుబల్ల, తులాభారం, రింగు రాట్నం, ఊయల పాఠశాలలో ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి, ఉప సర్పంచ్ కంబాల వీరయ్య, దాత మనూష, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవిలతో కలిసి ఆట వస్తువులను ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులు కలిసి సర్పంచ్ రమాదేవి, దాత మనూష, ఉపసర్పంచ్ కంబాల వీరయ్య లను సన్మానించారు. గ్రామ ప్రజలు దాతను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి, ఉపసర్పంచ్ కంబాల వీరయ్య,పంచాయతీ కార్యదర్శి గిరిబాబు,వార్డు సభ్యులు పొన్నాల లక్ష్మ,పఱ్రెపాటి ముత్తిలింగం,కంచుగట్ల అనిత,కేసారపు సునిత,చిగుళ్ల గంగరాజు,గ్రామపెద్దలు, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయురాలు నివేధిత,భవాని,అంగన్వాడీ టీచర్ మమత,గ్రామ పురోహితులు వల్లంభట్ల మధుసూదన్ రావు,మాజీ ఎంపిటిసి బొమ్మ గాని అంజమ్మ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాకా విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వండి

### ముస్సిపల్ శాఖకు వివిధ కుల సంఘ నాయకుల విన్నపం

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**



మాజీ కేంద్రమంత్రి, దివంగత నేత కాకా వెంకటస్వామి విగ్రహాన్ని పెద్దపల్లిలోని సుభాష్ నగర్ వద్ద ఏర్పాటు చేయడానికి తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ మహనీయుల ఆశయ సాధన సంఘం నాయకులు వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.అదే స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరొందిన కాకా వెంకటస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.7 సార్లు ఎంపీగా, 3 సార్లు ఎమ్మెల్యేగా,3 సార్లు కేంద్ర మంత్రిగా కాకా వెంకటస్వామి బడుగు,బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.ఈ మహనీయుని విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ శాఖ వెంటనే అనుమతులు మంజూరు చేసి,కాకా ఆశయాలను సజీవంగా ఉంచాల్సిన అవసరం ఉందని వారు ఉద్ఘాటించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరు కైలాసం,గౌడ సంఘం అధ్యక్షులు బాలసాని సతీష్ గౌడ్,బోడగుంట సంతోష్,అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు ఆరేపల్లి రాహుల్, మున్నూరు కాపు సంఘం నాయకులు పైడ తిరుపతి,ఓదెల మండలం మాజీ వార్డు సభ్యులు అల్లం సతీష్,మాల సంఘం జిల్లా అధ్యక్షులు పారకుల మహేష్,రెడ్డి సంఘం నాయకులు పత్తి లక్ష్మరెడ్డి తదితరులు ఉన్నారు.

### లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ విజేతను

# సన్మానించిన విశ్వతేజ కాలేజీ యజమాన్యం

### రామకృష్ణ విజయం మా విశ్వజేత కాలేజీకే గర్వకారణం

### కాలేజీ ప్రిన్సిపాల్ కొడారి రాజు

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**




కరాటే పోటీలో లిమ్కా బుక్ అఫ్ రికార్డ్ సాధించిన రామకృష్ణను బుధవారం నాడు విశ్వతేజ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కొడారి రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రామకృష్ణ సాధించిన విజయం మా విశ్వతేజ జూనియర్ కాలేజీకే గర్వ కారణం అన్నారు. లీమ్కా బుక్ అఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించడం అభినందనీయం అని అన్నారు. 30 నిమిషాల్లో 600 కిక్ కొట్టి ప్రపంచం రికార్డ్‌ను రామ కృష్ణ,సొంతం చేసుకోవడం మా విద్యార్థి లోకానికే ఆదర్శం అన్నారు.ఈ అరుదైన ఘనత సాధించడం మాకు ఎంతో సంతోషం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనంతవరం శ్రీనివాస్,ఉపాధ్యాయులు బి. చందు,డి.బాలయ్య,పి.శ్రీనివాస్ రెడ్డి,ఎ జలపతి,సి.సుషీల్,బి.భాస్కర్,పి.మల్లారెడ్డి,జి.భవాని,జి.శ్రావణి, ప్రవీణ్,కరాటే మాస్టర్ దూలం కృష్ణ, విజేత తండ్రి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పాల్గొన్నారు.

### గ్రామ సర్పంచుల ఫోరం

## నూతన అధ్యక్షులుగా కొత్త గురువయ్య



**వాస్తవం : కోదాడ**

మండల పరిధిలోని చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్యను కోదాడ మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షనిగా బుధవారం కోదాడ మండల గ్రామ పంచాయతీ సర్పంచులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కొత్త గురవయ్య మాట్లాడుతూ తననుసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షనిగా ఎన్నుకునేందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మంత్రి,ఎమ్మెల్యే,సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకోవచ్చు గ్రామాలలోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిద సర్పంచులు పోతురాజు సత్యనారాయణ,పాలకి సురేష్, అలసగాని భవాని,బి బాబ్జి,పోలంపల్లి కుటుంబరావు,కాసాని సంధ్య, బాజీ, రావుల భవాని బి.ఝాన్సీ,బల్గూరి స్నేహ,గువ్వల శిరీష, మందుల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య కార్యవర్గం ఎన్నిక



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం మూడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం చందుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికలో జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా చందుర్తి మండల ఆర్యవైశ్య అధ్యక్షులుగా భాశెట్టి భాస్కర్ ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఎన్నికైన బాసెట్టి భాస్కర్‌ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బుస్సా దశరథం సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు అల్లాడి రమేష్,చేపూరి రవీందర్,కొత్త శ్రీకాంత్,రాచకొండ సత్యనారాయణ,కటకం నాగరాజు,అయిత వెంకటేశ్వర్లు, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

# ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో మూడో రోజు కంటి పరీక్షలు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి జిల్లా రంగాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం మూడో రోజులో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి కంటి సమస్యలతో బాధపడుతున్న గ్రామస్థులను శిబిరానికి తీసుకువచ్చారు.ఈ శిబిరంలో వందమందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా,వారిలో 37 మందికి కంటి పొరలు ఉన్నట్లు గుర్తించారు.వారికి సంక్రాంతి పండుగ అనంతరం ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్, గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఇందుకు అవసరమైన ఉచిత రవాణా,భోజన



వసతులు కూడా కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. శిబిరం అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్,ఉపసర్పంచ్ కొండ శ్రావణ్,పంచాయతీ సెక్రటరీ గుమ్మడి సదయ్య,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ.సమద్,అధ్యాపకురాలు ఆమని తదితరులు పాల్గొన్నారు.సామాజిక సేవలో భా గంగా విద్యార్థులు చూపుతున్న చైతన్యం ఆదర్శప్రా యమని గ్రామస్థులు

## తెల్లవారుజామున
# బైక్ పై అదుపుతప్పి వ్యక్తి మృతి



హత్నూర : వాస్తవం

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చీక్ మద్దూర్ గ్రామానికి చెందిన బి.రాములు అలియాస్ రమేష్ 45 సంవత్సరాలు బుధవారం తెల్లవారుజామున హత్నూర సమీపంలోని కొన్యాల చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనం పై వెళ్తున్న రమేష్ అదుపుతప్పి బైక్ నుంచి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడని హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఇంట్లో భార్యతో గొడవపడి బయలుదేరిన ఇతను రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# మత్తులో చిత్తు కావద్దు

### మహోన్నత లక్ష్యాల వైపు సాగాలి
### వ్యసనరహిత సమాజమే మన లక్ష్యం కావాలి
### న్యాయమూర్తి పిలుపు

తుంగతుర్తి : వాస్తవం

క్షణికానందాన్ని ఇచ్చే మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, యువత సంస్కారం, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా పిలుపునిచ్చారు. 'అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం' పురస్కరించుకుని బుధవారం తుంగతుర్తి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో భారీ జన చైతన్య ప్రదర్శన నిర్వహించారు.కోర్టు ఆవరణ నుండి తెలంగాణ తల్లి కూడలి వరకు సాగిన ఈ ప్రదర్శనలో న్యాయమూర్తి, పోలీస్, అబ్కారీ శాఖల అధికారులు పాల్గొని మత్తు మందులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. గంజాయి,గుట్కా వంటి వ్యసనాలు యువత భవిష్యత్తును




అంధకారంలోకి నెట్టేస్తాయని హెచ్చరించారు.చదువుతో పాటు మంచి నడవడిక అలవర్చుకున్నప్పుడే సమాజం లో గౌరవం లభిస్తుందన్నారు. అనంతరం పోలీస్ వృత్త పర్యవేక్షకులు (సి.ఐ) నరసింహారావు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం ఉంటే 1908 నంబర్‌కు, అంతర్జాల నేరాలపై 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్కారీ సి.ఐ రజిత, ఎస్.ఐ క్రాంతి కుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్, న్యాయవాదులు పాల్గొన్నారు.






# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ఆపరేషన్ స్మైల్ పోస్టర్ల ఆవిష్కరణ
### లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ – 20 26సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా,జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ నెల 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ – 2026 కార్యక్రమాన్ని నిర్వహించనున్న సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది జనవరి, జూలై నెలల్లో ఆపరేషన్ స్మైల్‌లి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో 18 ఏండ్లలోపు పిల్లలు భిక్షటన, వివిధ పనుల్లో ఉండకూడదని స్పష్టం చేశారు. ఎవరైనా కనిపిస్తే వెంటనే సమీప విద్యాలయాల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో అడ్మిషన్ ఇప్పించాలని పేర్కొన్నారు.ఎక్కడా బాల కార్మికులు కనిపించకూడదని తెలిపారు. బడీడు పిల్లలు కచ్చితంగా బడిలోనే ఉండాలని స్పష్టం చేశారు.పిల్లల తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

**ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు**

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై దివ్యాంగులతో కలిసి బ్రెయిలీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి,పంపిణీ చేశారు. పలువురు దివ్యాంగులను ఇంచార్జి కలెక్టర్ సన్మానించారు. లూయిస్ బ్రెయిలీ అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఆర్డీఓ గీత, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్ అంజయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి లక్ష్మరాజం, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, పాల్గొన్నారు.

# ఈసారి రామగుండం మేయర్ పీఠం బీజేపీదే

**కాషాయ సైనికులు ఐక్యంగా పనిచేయాలి**

**రాష్ట్ర బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య**

**వాస్తవం : గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని దుర్గా నగర్‌లోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. బలమైన నాయకత్వం ఉన్నప్పుడే ప్రజలకు సంక్షేమం, భద్రత, అభివృద్ధి సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి పార్టీ విధానాలను స్పష్టంగా వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన సోమారపు లావణ్య, రామగుండం నియోజకవర్గంలో కూల్చివేతలు, కమిషన్లు కాంగ్రెస్ నేతల దినచర్యగా మారాయని ఆరోపించారు. అక్రమాలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం అలవాటైందని, అర్ధరాత్రి కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని అన్నారు. చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చివేసి వారిని రోడ్డున పడేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచిపోయిందని, ప్రజల వ్యతిరేకతే నేటి కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. కూల్చివేతలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచార ఆయుధంగా మార్చుకోవాలని, కాషాయ జెండా ఎగరవేయడానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలను కోరారు. ప్రతిరోజూ డివిజన్ చొప్పున 'బస్తీ బాట' కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలను జాగృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ పార్టీ నాయకులు బీజేపీ సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్,మహావాది రమన్నా బీఎంఎస్ నాయకులు చల్లా సత్యనారాయణ శోభ,మాజీ మండల్ అదీక్షులు, దాసరి శ్రీనువాస్,సోమారపు అరుణ్ కుమార,శివరాం స్టేట్ ఎస్సీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్, బూడిద రమేష్,నవీన్ గౌడ్,కార్పొరేటర్ అభ్యర్థులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.

**మార్కెట్లో పోయిన సెల్ ఫోన్‌ను**

# బాధితురాలికి అందజేత

**గజ్వేల్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు**



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

నాగమణి అనే మహిళ తన సెల్ ఫోను బుధవారం ఉదయం మార్కెట్లో పోగొట్టుకుంది దాని సమీపంలో విధులు నిర్వహిస్తున్న సాంబశివరావు, గజ్వేల్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ కింద పడిపోయిన ఫోనును గమనించి అందులో కాంటాక్ట్ నెంబర్ కు ఫోన్ చేసి ఫోన్ దొరికినదని తెలుపగానే సదరు మహిళా నాగమణి ఫోను తనదేనని రాగానే విచారణ చేసి ఫోను అప్పగించడం జరిగింది. పోయిన సెల్ ఫోన్‌ను అప్పగించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపింది.

# చైనా మాంజా వినియోగం నిషిద్ధం

**వాడినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవు**

**హత్నూర మండలం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి**



**హత్నూర : వాస్తవం**

ప్రజల ప్రాణ రక్షణను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజా (నైలాన్ దారాలు) వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని ఎస్సై తెలియజేశారు. చైనా మాంజా కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణ నష్టం సంభవించిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.... చైనా మాంజా నిల్వలపై దాడులు నిర్వహించి, నిషేధిత చైనా మాంజాను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి చైనా మాంజాను వాడినా లేదా అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వివిధ గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ పిల్లలను చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉండేలా ఉంచాలని సూచించారు. నిబంధనలు పాటిస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల నుండి ప్రాణ భద్రతకు సహకరించాలని సూచించారు. హత్నూర మండలంలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజా వినియోగించినట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

# బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలి

**శేర్లింగంపల్లి : వాస్తవం**



"బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలి" అనే డిమాండ్‌తో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లాలో సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు చట్టబద్ధంగా రావాల్సిన సంక్షేమ నిధులు, అభి. వృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొంటూ,బీసీ సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీ ఆర్ పి రంగారెడ్డి జిల్లా నాయకులు ఎం ఆర్ ఓ /ఆర్ డి ఓ / కలెక్టర్ కార్యాల యానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,బీసీల హక్కుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్య మాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బీసీ లకు న్యాయం జరిగే వరకు టీ ఆర్ పి పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ రా జ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎంఎల్సీ తీన్మార్ మల్లన్న, ఉమ్మడి రంగారెడ్డి జిల్ల ఇంచార్జి వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు, పార్టీ సెంట్రల్ కమిటీ పిలుపు ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయ కులు:జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, జి ల్లా ఉపాధ్యక్షులు శంకరుల సురేష్ ముదిరాజ్,జిల్లా మ హిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి,మహిళా వర్కిం గ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి, లలితా రాణి, వనం పద్మ, యాదమ్మ,పొనుగోటి సం దీప్, శాగంటి శ్రీనివాస్,ఎండి గౌస్, సంగమ్మ, మంగు బాయ్, రాణి శర్మ మీడియా ఇం చార్జి ప్రశాంత్ నేత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# పదవతరగతి సాయంత్రం స్టడీ అవర్స్ విద్యార్థులకు ఆటోల సౌకర్యం

**కల్పించిన - అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్**

**వాస్తవం : అంతర్గం**



విద్యార్థులు సురక్షితంగా ఇంటికి వెళ్లాలని ఉద్దేశంతో ఆటోల సౌకర్యం కల్పించిన-ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ సభ్యులు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని టీటీఎస్ అంతర్గం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ ఉండడం వల్ల పిల్లలు దూర ప్రయాణం ఇబ్బంది కలగడం వలన ఆ పిల్లలకు ఇబ్బంది కలగకుండా డాక్టర్ అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దూరం ప్రయాణం గ్రామాలు బ్రాహ్మణ పల్లి, చుట్టూ ప్రక్కల గ్రామాల విద్యార్థుల ప్రయాణ సౌకర్యం కోసం వారి సొంత గృహాలకు వెళ్లడానికి అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ వారు. వారి ట్రస్టు తరుపున ఆటోలను పెట్టి విద్యార్థులను వారి సొంత గృహాలకు వెళ్లే విధంగా సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి – జానకిపురం సర్పంచ్ ననుబోతు అనిత సమ్మయ్య**

**వాస్తవం : అడ్డగూడూరు**



మండలంలోని గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి గ్రామంలో ఉన్న పలు సమస్యలపై చర్చించి గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ ననుబోతు అనిత సమ్మయ్య ఆధ్వర్యంలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామంలో శ్రమదానం చేశారు. కాలనీల్లో పిచ్చి మొక్కలను తొలగించి, డ్రైనేజీలు చెత్తా చెదారంతో నిండిపోయి మురుగు నీరు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉండడంతో డ్రైనేజీలలోని పూడికను తీయించారు. అనంతరం సర్పంచ్ అనిత మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సరఫరా,పారిశుధ్యం,వీధి దీపాలు వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం,ఉపసర్పంచ్ గోడిశాల రాజు, వార్డు సభ్యులు శిరీష,శ్యామల,బోనాల నాగేష్,బోనాల వెంకటయ్య, నోముల లలిత,రేణుక,మొర్రి శ్రీనివాస్, అంబటి సమ్మయ్య,శివయ్య,మల్లయ్య,బుచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత,అంగన్వాడీ టీచర్ ఉపేంద్ర,ఆశ నాగలక్ష్మి,వి ఓ ఏ యాకమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి పట్టణానికి బస్సొచ్చిందోచ్

**యేండ్ల నాటి పట్టణ ప్రజల కల నెరవేరింది ఇలా**

**మందమర్రిలో నూతన ఆర్టీసీబస్‌ని ప్రారంభించిన మంత్రి వివేక్**

**మందమర్రి, రామకృష్ణపూర్,మంచిర్యాల మధ్య ప్రయాణ సౌకర్యం షురూ**

**వాస్తవం : మందమర్రి**



మంచిర్యాల జిల్లామందమర్రి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నూతనంగా ప్రవేశపెట్టిన మందమర్రి పట్టణం నుండి రామకృష్ణపూర్ (వయా) రెండు పట్టణాలను కలుపుతూ..మంచిర్యాల షెడ్యూల్ ఆర్టీసీ షటిల్ బస్సును కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి డా.జి.వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఎంతో అట్టహాసంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా..మంత్రి మాట్లాడుతూ,మందమర్రి,రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని అందించి,ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ప్రజా రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామాలు,పట్టణాలను అనుసంధానించే విధంగా..ఆర్టీసీ సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ నూతన బస్ సేవతో మందమర్రి, రామకృష్ణపూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు జిల్లా కేంద్రం మంచిర్యాలఅబశ్రీశ్రీకు వెళ్లే ప్రయాణం మరింత సులభంగా మారుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైనమంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ,ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రవాణా సౌకర్యాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు,కార్మిక సంఘాల నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన బస్ ప్రారంభంతో ప్రయాణికులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ నూతనంగా**

# ఎన్నికైన పాలకవర్గానికి ఘన సన్మానం



**వాస్తవం : మద్నూర్**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల అంగన్వాడీ కేంద్రం వద్ద బుధవారం నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రీ, ఉప సర్పంచ్ వట్నాల్ రమేశ్ తో పాటు వార్డు సభ్యులకు సీడీపీవో కళావతి రాథోడ్, సూపర్వైజర్ కవిత అంగన్వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉష మాట్లాడుతూ మండల కేంద్రంలోని అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. సీడీపీవో కళావతి మాట్లాడుతూ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ భవన నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ తరపున తీర్మానం చేయాలని,సొంత భవన లేక ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్ దృష్టికి తీసుకుని వచ్చారు. భవన నిర్మాణం కోసం శాయశక్తులా కృషి చేస్తానని సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వట్నాల్ రమేశ్,వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ రాములు, రచ్చ సంగీత,అంగన్వాడీ టీచర్లు చంపాబాయి, కళావతి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హైస్కూల్ సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్**



**వాస్తవం : గోదావరిఖని**

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖని పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన ఆకర్షణీయమైన ముగ్గులను తిలకించి వారి ప్రతిభను అభినందించారు. అనంతరం విద్యార్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూచదువుతో పాటు కళలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్‌లో మంత్రి**

# గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటన

**క్రిస్టియన్స్ స్మశాన వాటిక భూమి పూజ,టవర్ వగన్ వెహికల్ ప్రారంభం**



**వాస్తవం : రామకృష్ణాపూర్ టౌన్**

మందమర్రి మండలం రామక్రిష్ణపూర్ ఆర్కే 1 ఏప్రాంతంలో 15 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో చేపడుతున్న క్రిస్టియన్ శ్మశాన వాటిక నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి,కలెక్టర్ కుమార్ దీపక్.క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో నూతన టవర్ వగన్ వెహికల్ ప్రారంభోత్సవం చేసిన కార్మిక మరియు మైనింగ్ శాఖ మాత్రివర్యులు డా. జి. వివేక్ వెంకటస్వామి ,కలెక్టర్ కుమార్ దీపకుమార్, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొనారు.

**పంచాయతీ కార్యదర్శులతో**

# సమీక్ష సమావేశం



**వాస్తవం : రామగిరి**

బుధవారం రామగిరి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో డిపిఓ వీర బుచ్చయ్య,ఎంపీడీవో బద్రి శైలజారాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో టాక్స్ కలెక్షన్,ఇందిరమ్మ ఇండ్లు,కంపోస్ట్ తయారీ,నర్సరీ లో బ్యాగ్ ఫిల్లింగ్,త్రాగు నీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్స్ నిర్మాణం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పుష్ప లత,ఇ.సి మౌనిక,పంచాయతీ సెక్రటరీ లు,ఇ.పంచాయత్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మున్సిపల్ సమస్యలపై బీజేపీ శ్రేణుల ధర్నా

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ



పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారం గుర్చి బీజేపీ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగినది. బీజేపీ నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపల్ లో అనేక రకమైన సమస్యలు ఉన్నాయి వాటి పరిష్కారం కోసం తమరిని విన్న విస్తున్న సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ ,పరిశుభ్రత,నీటి సమస్య అస్తవ్యస్తంగా ఉన్నది వాటిని వెంటనే పరిష్కరించాలి అని,దోమల సమస్యతో పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులకు లోనవుతూ,జబ్బులకు లోనవుతున్నారు కావున దోమల నివారణ చర్యలు చేపట్టి,ఫాగింగ్ చేయాలి,పట్టణం నడిబొడ్డున రాజీవ్ రహదారి ఉండటం వల్ల గోదావరిఖని,మంచిర్యాల వెళ్లే భారీ వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. గత 10 ఏళ్లుగా బైపాస్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనల్లోనే ఉంది కావున ట్రాఫిక్ సమస్య నివారణ కోసం బైపాస్ మనలను వెంటనే ముమ్మారం చేయాలని,సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడగలరు అని భారతీయ జనతా పార్టీ తరఫున మేము మున్సిపల్ కమిషనర్ డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో శిలాంపు పర్వతాలు రామ్ సింగ్ తంగేడా రాజేశ్వరరావు పల్లె సదానందం వొల్లె తిరుపతి,ఈర్ల శంకర్ వెన్నంపల్లి శ్రీనివాస్ కావేటి రాజగోపాల్ మహంత కృష్ణ ఎర్రోళ్ల శ్రీకాంత్ ఫాహీమ్ ఉప్పు కిరణ్ సత్యనారాయణ గుడ్ల సతీష్ సురేందర్ కుమార్ వినయ్ శ్రీనివాస్ శివయ్య సోడా బాబు శ్రీధర్ రాజేష్ సతీష్ రాజు అంజి మధుకర్ ఆనంద రావు సాయి శ్రీనివాస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నలుగురు సభ్యుల బెదిరింపు ముఠా అరెస్ట్

**వారి వద్ద 9 ఎంఎం పిస్టల్, 5 రౌండ్స్ స్వాధీనం**

**వెల్లడించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



ముఠాగా ఏర్పడి బెదిరింపులకు గురి చేస్తున్న నలుగురు సభ్యులను బుధవారం అరెస్ట్ చేసి, 9 ఎంఎం పిస్టల్, ఐదు రౌండ్స్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ప్రకటించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, పయ్యలపు గోవర్ధన్, జగిత్యాల జిల్లాకు చెందిన మంజరి సురేందర్, అనే నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేయడం, డబ్బు వసూలు చేయడం,భూ వివాదాలలో జోక్యం చేసుకోవడం లాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రయత్నిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు జిల్లాలోని తంగళ్లపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వీరిని అపి తనిఖీ చేయగా వీరి వద్ద ఒక్కటి 9 ఎంఎం పిస్టలు, 5 రౌండ్స్ ఉండగా వాటిని స్వాధీన పర్చుకొని నలుగురు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజలను బెదిరించడం,అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# 108 అంబులెన్స్‌ల ఆకస్మిక తనిఖీ

వాస్తవం : గోదావరిఖని





గోదావరిఖని ప్రభుత్వం జనరల్ ఆసుపత్రి ఆవరణలో మూడు ప్రాజెక్టుల 108,102,1962 అంబులెన్స్‌ను పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు.అంబులెన్స్ గత కొద్ది నెలలుగా హాజరవుతున్న అత్యవసర కేసులపై ఆరా తీశారు.అంబులెన్స్ లో వినియోగిస్తున్న అత్యవసర వైద్య పరికరాల పని తీరు,అత్యవసర సమయంలో వినియోగిస్తున్న ఔషధాలు రిజిస్టర్లు,వాహన స్థితిగతులను పరిశీలించి సిబ్బంది పని తీరుపై సంతృప్తి చెందారు.ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం కావడంతో అనుకోని దుర్ఘటన జరిగినప్పుడు,రైల్వే ప్రమాదాలు గాని,సింగరేణి ప్రాంతం కావడంతో గని ప్రమాదాలు గాని,రాష్ట్ర రహదారిపై కావడంతో నిత్యం ప్రమాదాలు సంభవిస్తాయి కాబట్టి అనునిత్యం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కేసు వచ్చిన వెంటనే తక్షణం స్పందించారని 108 సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని 108 సిబ్బంది ఈఎంటి రవీందర్,పైలెట్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ

**ఎంపీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిల్డర్స్ అసోసియేషన్**



మేడిపల్లి : వాస్తవం

ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 2026 క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించారు.ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన ఉప్పల్ బిల్డర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జనరల్ సెక్రటరి సతీష్ రెడ్డి, కోశాధికారి మురళి,సలహాదారుడు ఎస్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ రెడ్డి లను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## 60 దుప్పట్లు చిల్డ్రన్ హోమ్ పిల్లలకు పంపిణీ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను చాంబర్‌లో సెర్ప్ ఉద్యోగుల సంక్షమ సంఘం ప్రతినిధులు కలిసి దుప్పట్లు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, నూతన సంవత్సర సందర్భంగా జిల్లాలోని చిల్డ్రన్ హోమ్‌లో ఉన్న 60 మంది అనాధ పిల్లలకు గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సెర్ప్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు దుప్పట్లో కొనుగోలు చేసి అందించడం చాలా అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,సెర్ప్ ఐపి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం రమేష్, హరిబాబు,కృష్ణ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

**హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల ను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదే శించారు. మున్సిపల్ ఓటర్ జాబితా, తదితర అంశా లపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్ని కల సంఘం కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా సమీ కృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాల వారీగా ఓటరు జాబితాల పై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ...ఈ నెల 12 న వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతోపాటు,13 న డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16 న తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1న విడుదల చేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీపీఓ శ్రీనివాసాచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్,టీపీఓ లు అన్సార్,సాయి కృష్ణ,మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి

**వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి**

**తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్**

వాస్తవం : మరిపెడ





మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహాన్ పురం శివారులో ఇటీవల తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్ బుధవారం పరిశీలించారు. ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో మాట్లాడి వద్ద సిగ్నల్ బోర్డులను ఏర్పాటు చేయాలని స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని కోరారు. మూల మలుపులు ఎక్కువగా ఉండటంతో ఇరువైపులా ఉన్న కమ్ముకున్న చెట్లను జెసిబి సాయంతో తొలగించారు. అనంతరం మరిపెడ మండల కేంద్రంలో డ్రైవింగ్ లైసెన్స్, సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీన పరుచుకుని వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ. ప్రతి వాహనదారుడు భద్రత నియమ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు అతివేగం సూచిక బోర్డులను గమనించకుండా మద్యం తాగి వాహనాలు నడపడం కారణంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరభద్రరావు,రెండవ ఎస్ఐ కోటేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్వారీ స్థలాన్ని పరిశీలించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

వాస్తవం : జూబ్లిహిల్స్



రహమత్‌నగర్ డివిజన్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం) ఎస్.పి ఆర్.హిల్స్ లో ప్రభుత్వం నుంచి అధికారికంగా ధ్రువీకరించబడిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నూతన భవనం నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని బుధవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ . స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తో పాటు అధికారులతో కలిసి పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచుకొని వారి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్రౌండ్ పక్కస్థలం లో ఈ భవనాన్ని నిర్మించాలని అధికారులకు సూచించారుహాస్టల్ నిర్మాణానికి అవసరమైన వసతులు, భద్రతా ఏర్పాట్లు, పరిసర మౌ లిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు.అనం తరం క్వారీ స్థలాన్ని పరిశీలించారు..ఈ కార్యక్రమంలో అధికారులు.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# టేకుమట్ల గ్రామానికి బస్సు సౌకర్యం

**కల్పించాలని మంత్రికి వినతి పత్రం సమర్పించిన టేకుమట్ల సర్పంచ్**




వాస్తవం : జైపూర్

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి డా.గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని కలిసి టేకుమట్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ఇచ్చిన టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్ ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి బస్సు సౌకర్యం కల్పిస్తానని మాట ఇచ్చినట్లు తెలియజేశారు... ఇట్టి కార్యక్రమంలో టేకుమట్ల గ్రామ సర్పంచ్ బల్ల వెంకటేష్ మరియు వార్డు సభ్యులు జలంపల్లి మల్లేష్, గోనె అశోక్, మాజీ సర్పంచ్ గోనె నర్సయ్య కాంగ్రెస్ నాయకులు ఈగ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో మినీ జాబ్ మేళా

**నిరుద్యోగ యువతకు సువర్ణవకాశం**

వాస్తవం : మంచిర్యాల జిల్లా ప్రతినిధి



ఉపాధికల్పన మరియు శిక్షణశాఖ

పత్రిక ప్రకటన

| No of Vacancy / Location | Job Role | Gender | Qualification Eligibility |
|---|---|---|---|
| 100 Kagaz nagar Karimnagar/ Hyderabad. | Team member, Management Trainee, Shift Manager, Manager. | Male | SSC, Inter Any Degree |

మంచిర్యాల జిల్లా నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో తేదీ: 09-01-2026 శుక్రవారం ఉదయం 10:30 గంటలకు మంచిర్యాల పట్టణంలోని క్యాంపస్ (హైటెక్ సిటీ కాలనీ ఎదురుగా) మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు.ఈ మినీ జాబ్ మేళాలో ప్రముఖ సంస్థ క్రీమ్ స్టోన్ స్కూప్స్ పాల్గొననుండగా, మొత్తం 100 ఖాళీలు భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలు కాగజ్‌నగర్, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాల్లోని యూనిట్లకు సంబంధించినవిగా ఉన్నాయి.భర్తీ చేయనున్న ఉద్యోగ హోదాలు టీమ్ మెంబర్, మేనేజ్‌మెంట్ ట్రైనీ, షిఫ్ట్ మేనేజర్, మేనేజర్ గా ఉన్నాయి. సాజ, ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు పురుష అభ్యర్థులు అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ.12,000 నుండి రూ.25,000 వరకు వేతనం చెల్లించబడుతుంది. ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ మినీ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి కోరారు.మరిన్ని వివరాలకు 9618553065 , 833059029, 9110368501 ఫోన్ నంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

# గుర్తుతెలియని మృతదేహం

వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లి గ్రామ శివారు పొలాల మధ్య ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం గుర్తించడం జరిగింది. మరణించిన వ్యక్తి వయసు 65 - 70 మధ్య ఉంటుంది, మృతుని శరీరంపై బ్లూ కలర్ డబ్బాల చొక్కా, డబ్బాల బ్లూ కలర్ లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడు 2-3 రోజుల క్రితం చనిపోయినట్లుగా ఉన్నాడు, మృతుని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఎస్ఐ తంగళ్ళపల్లి యొక్క సెల్ నెంబరు. 87126 56370 కు సమాచారం ఇవ్వగలరు..



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**

**వాస్తవం : నర్సాపూర్**



నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్‌లో నియోజకవర్గానికి చెందిన 174 మంది లబ్ధిదారులకు 70,13,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వేగంగా సహాయం అందజేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం సీఎంఆర్ఎఫ్ నిధులను భారీగా పెంచి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి వైద్య సహాయం అందించడం హర్షణీయమని అన్నారు. పేదవాడి ఆరోగ్యం దెబ్బతినకుండా ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని, ప్రజా ప్రభుత్వ సంక్షేమ విధానాలు ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చేలా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.హకీమ్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె కృష్ణ మాజీ అధ్యక్షులు కిష్టయ్య. మండలం లోని పలు గ్రామాల సర్పంచ్‌లు మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌లో
# ముందస్తు సంక్రాంతి సంబరాలు



**వాస్తవం : గోదావరిఖని**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక సంజయ్ గాంధీనగర్ లో గల శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాల వేడుకలను ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం అధ్యక్షులు పొలవేణి నరేష్, ఉపాధ్యక్షులు గర్వందుల శ్రీకాంత్ గౌడ్ కార్యదర్శి కూసం చరణ్ తేజ ముఖ్య అతిథులుగా విచ్చేసి పండగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి అంటే కేవలం పండగ మాత్రమే కాదని ప్రేమానురాగాలను, అనుబంధాలను బలపరిచే పర్వదినమని, మన భారతదేశం విభిన్న సంస్కృతులకు సాంప్రదాయాలకు పుట్టినిల్లు కాబట్టి వాటిని నేటి తరాలకు అందించటానికి పాఠశాల యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం వారి సౌజన్యంతో ముగ్గుల పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల ప్రాంగణమంతా భోగి మంటలు,రంగవల్లులు, పతంగుల ఎగురవేయడం, వివిధ నృత్య ప్రదర్శనలతో, రకరకాల కార్యక్రమాలతో మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవి వర్మ, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రావణి,ఏవో సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

**బీసీ డిక్లరేషన్ అమలు చేసిన తర్వాత మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికలకు వెళ్లాలి**

**టీఆర్పీ జిల్లా అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**



కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని సిద్దిపేట జిల్లా టీఆర్పీ అధ్యక్షులు తుప్పతి బిక్షపతి కురుమ డిమాండ్ చేశారు. టీఆర్పీ వ్యవస్థాపక అధ్య క్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు బుధవారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిసి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి ఆ తర్వాతనే మున్సిపల్, ఎం పీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీల ఓట్లు దండుకొనేందుకే కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందని విమర్శించారు. బీసీ లకు ఇచ్చిన హామీలను నోటి మాటలకు పరిమితం చే యకుండా కాంగ్రెస్ ఆచరించి చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్, యువజనా విభాగం అధ్యక్షులు పేర్ల కిషన్, యువజన విభాగం ఉపాధ్యక్షులు మల్కి సంపత్ కుమార్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు సాహిద్ బాబా, మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్వేత, బాబు, సురేంద ర్, వెంకటేష్, పరశురాం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వాస్తవం : మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్ మెంట్ (పోష్)- 2013 చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ప్రతినిధులు కవిత, శివ కీర్తిలతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులతో పోష్ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారంపై తెలుసుకోవాలని,మహిళల సంక్షేమం కొరకు ఈ చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిల్లాలో స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు తాము పని చేసే ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఈ కమిటీలను సంప్రదించవచ్చని,ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో స్థానిక ఫిర్యాదుల కమిటీ కొనసాగుతుందని, కనీసం 10 మంది పని చేసే జిల్లా శాఖ కార్యాలయాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయానికి వివరాలు తెలియజేసినట్లయితే ఆన్ లైన్ షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని,జిల్లాలో ఇప్పటివరకు 47 అంతర్గత ఫిర్యాదుల కమిటీలు కొనసాగుతున్నాయని తెలిపారు. అసంఘటిత రంగాలలో పని చేస్తున్న మహిళలు ఫిర్యాదు కొరకు స్థానిక కమిటీని సంప్రదించవచ్చని, ఈ కమిటీలలో ఫిర్యాదు చేసిన 90 రోజులలో విచారించిన తరువాత 10 రోజులలో ఫిర్యాదు నివేదికను సంబంధిత జిల్లా అధికారికి సమర్పించడం జరుగుతుందని, నివేదిక అందిన 6 నెల ల సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులో తుది తీర్పు సంతృప్తికరంగా లేనట్లయితే అప్పీలు కొరకు ట్రిబ్యునల్/ న్యాయస్థానాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. లైంగిక వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పని ప్రదేశాలను మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఫిర్యాదులు చేసినట్లయితే సదరు ఫిర్యాదుదారులపై







చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. సంఘటన జరిగిన 3 నెలల వ్యవధిలోగా ఫిర్యాదు చేయాలని,మహిళల సంక్షేమం కోసం హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 181 ఏర్పాటు చేయడం జరిగిందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చట్టం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితకు శుభాకాంక్షలు తెలిపిన అత్తాపూర్ నాయకులు



వాస్తవం: రాజేంద్రనగర్
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సన్నద్ధం అవుతుండటంతో ఆమెకు మద్దతు తెలుపుతూ జాగృతి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఆమె కార్యాలయానికి క్యూకట్టారు.బుధవారం అత్తాపూర్ డివిజన్ జాగృతి నాయకులు బోయ రమేష్,తదితరులు కవితను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఉన్నత పాఠశాలల్లో ఉచిత సైకిళ్లు పంపిణీ



వాస్తవం : కోనరావుపేట
కోనరావుపేట మండలంలోని కనగర్తి,మామిడిపల్లి, బావుసాయిపేట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "మోదీ గిఫ్టు పంపించిన సైకిళ్లను బిజెపి మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.విద్యార్థులకు దూర భారం లేకుండా పాఠశాలకు చేరువ చేరేందుకు సైకిలు సమకూర్చిన బండి సంజయ్ కుమార్ పేద పదవ తరగతి విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలకు ఫీజులు చెల్లించాలని,ప్రభుత్వ వైద్యశాలల్లో పరికరాలు సమకూర్చాలని అన్నారు.ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు

## రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలి

### మాదిగ ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సత్కారం



వాస్తవం : కోనరావుపేట
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్ని కైన మాదిగ కుల సర్పంచ్,వార్డు,సభ్యులకు మాదిగ కుల బాంధవుల ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనరావుపేట మండలంలో వివిధ గ్రామాల నుంచి మాదిగలు ముగ్గురు సర్పంచు,లుగా ఒక ఉప సర్పంచ్,నలభై మంది వార్డు సభ్యులుగా గెలు పొందడం హర్షనీయమని ఇదే దిశగా ముందుకు సా గుతూ తెలంగాణలో అన్ని కులాల కంటే అత్యధిక జ నాభా కలిగిన మహాదిగలు రాజ్యాధికారము దిశగా అడుగులు వేయాలని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా కూడా పదవులు సైతం చేపట్టాలని అప్పుడే మ న వర్గ ప్రజలకు న్యాయం జరుగుతుందని రాజకీయ చైతన్యం దిశగా అడుగులు వేస్తూ మాదిగలు అభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి అనిల్,కవంపల్లి గోవర్ధన్,లింగంపల్లి మనోజ్ కుమార్,తైదాల దాసు,దొబ్బల ప్రవీణ్ కుమార్,వివిధ గ్రామాలకు చెందిన మాహాదిగ కుల సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసిలో వద్దు

### సుల్గె వెంకటేష్



వాస్తవం : రాజేంద్రనగర్
రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను జిహెచ్ఎంసి లో విలీన నిర్ణయాన్ని పునరాలోచించాలని బిజెపి పార్టీ తరపున ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని డివిజన్ అధ్యక్షుడు సుల్గె వెంకటేష్ అన్నారు. ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. రాజేంద్రనగర్ జోన్ లోని రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను సైబరాబాద్ కార్పొరేషన్ లోనే విలీనం చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సర్పంచ్ నరేష్ నాయక్





వాస్తవం : కోనరావుపేట
అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు ముందుకు వేసినట్లు ప్రజలకు ఇచ్చిన మాటకు నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ బుధవారం పనులు ప్రారంభించారు. కోనరావుపేట మండలంలోని జై సేవాలాల్ భూక్యా రెడ్డి తండాలోని హనుమాన్‌తండా వెళ్లే దారి బురదమయం కావడంతో సర్పంచ్ తన సొంత నిధులతో సుమారు 60 ట్రాక్టర్ల మట్టిని జెసిబి సహాయంతో పోయించారు.దీనివల్ల తండా ప్రజలకు రాకపోకలు సులభమవడంతో పాటు, గ్రామ అభివృద్ధికి మరింత ఊతం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, గ్రామ ప్రజల సంక్షేమే లక్ష్యంగా పాలన సాగిస్తామని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ప్రజలందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లకావత్ రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు బాల్కుర్ రాజు, లకావత్ దేవేందర్, లకవత్ సంతోష్, మాలోతు రవి, తదితరులు పాల్గొన్నారు

### గ్రామపంచాయతీ నూతన

# సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులకు సన్మానం



వాస్తవం : చందుర్తి
చందుర్తి మండలాల గ్రామ పంచాయతీల నూతన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని సనుగుల శివారు శ్రీ గోవిందరాజుల ఆలయం కళ్యాణమందరంలో బుధవారం సన్మానించారు.నూతనంగా ఎంపికైన గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ముఖ్య కీలక పాత్ర పోషించి ఉన్నత అవార్డులు కైవసం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, డైరెక్టర్ లు,కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంచ రాంరెడ్డి,గొట్టె ప్రభాకర్, సంటి యేసుదాసు, సంతపురి బాల్ రెడ్డి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.






# రోడ్డు భద్రతపై అవగాహన



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భములో బాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదేశాల మేరకు బుధవారం పాఠశాల పిల్లలకు రోడ్డు భద్రతపై ట్రాఫిక్ సిగ్నల్ లు గురించి ప్రాక్టికల్ గా చూపించారు. ఎంపిక చేసిన జంక్షన్ లో, ట్రాఫిక్ సిగ్నల్స్ పెయింటింగ్ వాటి గురించి ఆచరణాత్మక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రోడ్డు భద్రత సంకేతాలు ట్రాఫిక్ సిగ్నల్స్ రౌండ్ అబౌట్ జంక్షన్ నియమాలు, రైట్ ఆఫ్ వే సూత్రాలు మరియు ఇతర ముఖ్యమైన ట్రాఫిక్ నిబంధనలు ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి సహాయక మోటారు వాహనముల తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ,రవాణా శాఖ సిబ్బంది రమ్య,సౌమ్య,రాణి,ప్రశాంత్,ఎల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

### కాచాపూర్ గ్రామంలో

# సోలార్ ప్లాంట్‌కు భూమి సేకరణ



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో ఎన్టీపీసీ ఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి సోలార్ ప్లాంట్ భూ సేకరణ చేశారు. రెండు మెగావాట్లు సోలార్ సిస్టం గురించి తెలియపరిచారు. ఈ తనిఖీలో భాగంగా డైరెక్టర్ ప్రాజెక్ట్ వి మోహన్ రావు సిఈ ప్రాజెక్ట్ సురేందర్, ఎస్ఈ పెద్దపల్లి గంగాధర్, డిఈఈ పెద్దపల్లి రాజ బ్రహ్మచారి,ఈఈ సివిల్ శ్రీనివాస్,ఏడిఈ విజయ గోపాల్ సింగ్,ధర్మారం 2 ఏడిఈ సత్యనారాయణ,ఏఈ జూలపల్లి హరీష్,జూలపల్లి ఎమ్మార్వో వనజ,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్సారెస్పీ కాలువ నీటిని

# విడుదలచేసిన ఎమ్మెల్యే



వాస్తవం : తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని పంట పొలాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం నాడు బయ్యన్న వాగు స్టేజ్ఉ2 ద్వారా ఎస్సారెస్పీ కాలువ నుంచి పంట పొలాలకు నీటిని అధికారికంగా విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.చివరి ఎకరం వరకు నీరు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నీటి విడుదలతో నియోజకవర్గంలోని పంట పొలాలకు సాగునీరు రావడంతో పంటలపై ఆశలు పెరిగాయని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బీసీ వాదాన్ని కోల్డ్ స్టోరేజీలో పెట్టే కుట్ర



**ఈ కుయుక్తులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానుకోవాలి**

**వంచించడం కాంగ్రెస్‌కు అలవాటే**

**42శాతం కోటాతోనే స్థానిక ఎన్నికలు జరుపాలి.. లేదంటే ప్రభుత్వంపై బీసీల ఐక్య ఉద్యమం**

**కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలుపడం ఖాయం**

**బీసీ కులాల, మేధావుల సదస్సులో ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హెచ్చరిక**

రవీంద్రభారతి, జనవరి7:

బీసీ వాదాన్ని కోల్డ్ స్టోరేజీలో పెట్టేందుకు సీఎం రేవంత రెడ్డి కుట్రకు తెరలేపారని బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ధ్వజమెత్తారు. ఇలాంటి కుయుక్తులను రేవంత్‌రెడ్డి మానుకోవాలని, 42 శాతం బీసీ కోటాతోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని అల్టిమేటం జారీ చేశారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో వివిధ బీసీ కులసంఘాల, మేధావుల సభలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరించి బీసీ సమాజాన్ని నయవంచనకు గురిచేసిందని వారు ధ్వజమెత్తారు. 42 శాతం కోటా ఇవ్వకుంటే బీసీలంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. బీసీ ఉద్యమకారులను డబ్బు సంచులతో కొనేసి బీసీ వాదానే లేకుండా చేయాలనే దుర్మార్గపు ఆలోచన మానుకోకుంటే బీసీలు మూకుమ్మడిగా తగిన శాస్తి చెప్తారని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సాంకేతిక పాలన చేస్తున్నట్టు చెప్తున్నారని, మనసులో మాత్రం ఇంగిత జ్ఞానం లేని దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్యానంతరం ఈ 78 ఏండ్లలో బీసీలను మోసం చేసిన పార్టీలలో కాంగ్రెస్‌దే ప్రథమ స్థానమని ధ్వజమెత్తారు. నీతి, నియమాలు లేకండా పాలన సాగిస్తున్నదని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దాన్ని నెరవేర్చని పార్టీ కూడా అదేనని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడడి శరీరం నిండా పూర్తి బీసీ వ్యతిరేకత నిండి ఉన్నదని మండిపడ్డారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని, ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో బంగాళాఖాతంలో కలుపడం ఖాయమని హెచ్చరించారు. బీసీ దుర్మార్గపు పాలనను పారదోలి బీసీలు రిజర్వేషన్లు సాధించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టంచేశారు. ఇచ్చిన మాట ప్రకారం వచ్చే స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేకుంటే బీసీల వ్యతిరేక పార్టీగా కాంగ్రెస్ మిగులుతుందని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ నేతలు కొండా దేవయ్య, ర్యాగ అరుణ్ కుమార్, నీల వెంకటేశ్, పగిళ్ల సతీశ్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.



# 19న మేడారానికి సీఎం రేవంత్ రెడ్డి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం

**వాస్తవం : హన్మకొండ:**

హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష పై హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐ డి ఓ సి)లోని సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన 12 నియోజకవర్గాలలో వివిధ అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ నగరాన్ని కూడా అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా వరంగల్ ఎయిర్పోర్ట్కు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్, రెవెన్యూ, ఇతర అధికారులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. వరంగల్ ఎయిర్పోర్ట్‌తో పాటు అండర్ డ్రైనేజ్ సిస్టం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ వచ్చినప్పుడు 4వేల కోట్ల పైచిలుకు పరిపాలనపరమైన అనుమతులను ఇవ్వడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా గడచిన వర్షాకాలంలో వరదలు ఎక్కడైతే ఎక్కువగా వచ్చాయో ఆ ప్రాంతంలో భవిష్యత్తు కాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా డ్రైనేజ్ వ్యవస్థను మొదటి దశలో రాబోయే వారం రోజుల్లో టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా తాగునీటి కోసం సుమారు 570 కోట్ల రూపాయలకు టెండర్లు పిలువనున్నట్లు తెలిపారు. వరంగల్ నగరంలో అద్భుతమైన ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి వరంగల్‌తో పాటు చుట్టుపక్కల ఉన్న జిల్లాల ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ తర్వాత హెల్త్ హబ్‌గా వరంగల్ నిలుస్తుందన్నారు. ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కొద్ది నెలల్లోనే ఎలా పూర్తి చేయాలని అంశంపై అధికారులతో సమీక్షించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. మధ్యతరగతి ప్రజల స్థాయికి తగినట్లుగా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణ కార్యక్రమాన్ని వరంగల్‌లో శ్రీకారం చుటనున్నట్లు తెలిపారు. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన బ్యాలెన్స్ వర్క్ కొంత మిగిలి ఉందని, వాటి పనులను పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. భద్రకాళి ఆలయానికి సంబంధించి మాఢ వీధుల నిర్మాణ పనులు, మిగతా చెరువు పూడికతీత పనులు, ఆలయ పునరుద్ధరణ పనులు గడువు నిర్ణయించి ఎలా పూర్తి చేయాలనే దానిపై చర్చించినట్లు పేర్కొన్నారు. వరంగల్‌ను హైదరాబాద్ తర్వాత రాజధానిగా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని, అదే తరహాలో వరంగల్ పట్టణాన్ని మౌలిక వసతులు కల్పించాలని ఉద్దేశంతో అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుతున్నట్లు తెలిపారు. సెక్టార్లను ఇక్కడికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆనాడు మధ్యలో వదిలేసిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు కూడా వరదలు వచ్చినప్పుడు ముంపునకు గురవుతుందని దానిని కూడా రివైజ్ చేసేందుకు క్షణంగా సమీక్షలో చర్చించినట్లు తెలిపారు. ఇటీవల భారీ వర్షాలు కురిసినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ కు వచ్చినప్పుడు వరంగల్ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థతో పాటు నాళాలు, రిటైనింగ్ వాల్స్, డిస్చార్జ్ కెపాసిటీ రోడ్ల వద్ద కల్వర్టులు లేని కారణంగా పలుచోట్ల ఇల్లు నీట మునిగాయని వాటిపై కూడా చర్చించి కల్వర్టుల నిర్మాణం చేపట్టే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు వరంగల్ పట్టణం ఉమ్మడి వరంగల్ లో అభివృద్ధిలో ముందంజలో ఉండబోతుందన్నారు.





### క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు...

క్రికెట్ స్టేడియంతో పాటు స్పోర్ట్స్ స్కూల్‌ను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్ట్( డిపిఆర్) ను సిద్ధం చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద నగరమైన వరంగల్‌ను అభివృద్ధి చేసేందుకు నిధులు ఎన్ని ఖర్చయినా పారదర్శకంగా వరంగల్ పట్టణం, ఉమ్మడి వరంగల్ జిల్లాను నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను అద్భుతంగా.. మహా అద్భుతంగా రాబోయే 200 సంవత్సరాల తర్వాత కూడా చెక్కుచెదరకుండా ఉండే విధంగా రాతి కట్టడాలతో ఇప్పటికే 95 శాతం ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయినట్లు తెలిపారు.

### జనవరి 28 నుండి 31 వరకు మహా జాతర నిర్వహణ

మేడారం జాతర ఈనెల 28 నుండి 31 వ తేదీల వరకు జరుగుతుందని చెప్పారు. అమ్మవార్లు ఉన్న ప్రాంతాన్ని పునరుద్ధరణ పనులలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా 250 నుండి 300 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి అద్భుతంగా పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారంలో బస చేయాలని ఈనెల 18వ తేదీన అక్కడికి చేరుకుంటారని, రాత్రి అక్కడే బస చేస్తారని పేర్కొన్నారు. 19వ తేదీన ఉదయం ఆలయ పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కోట్లాదిమంది భక్తులు దర్శించుకుంటారని పేర్కొన్నారు. ఆదివాసీ గిరిజనులతో పాటు గిరిజనేతరులు కోట్లాదిమంది భక్తులు దర్శించుకునే విధంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. జాతర సందర్భంగా కానీ, జాతర ముందు కానీ, జాతర తర్వాత కాని భక్తులు దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

**మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ...**ఇంటి ఇలవేల్పుగా ఆదివాసీలకే కాకుండా గిరిజనేతరులు, కోట్లాదిమంది భక్తుల కొలువుదీరిన దేవతలు సమ్మక్క సారలమ్మలు అని అన్నారు. కొంగు బంగారం లాగా కోరుకున్న కోరికలు తీరుతున్నాయి కాబట్టి కులము మతము ప్రాంతం అనే భేదాలు లేకుండా పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారని చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వివిధ వసతులను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందన్నారు. గద్దెలతోపాటు ఆలయ ప్రాంగణం పునరుద్ధరణ పనులు మొదలు పెట్టామని.. వాటి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించి పనులను ప్రారంభించారని అన్నారు. పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. జాతరను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కొండగట్టు ఆలయానికి రూ. కోటి 79 లక్షల హుండీ ఆదాయం రాక

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఉన్న కొండగట్టు ఆలయానికి హుండీ లెక్కింపు ద్వారా రూ. కోటి 79 లక్షల 35, 866 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వెల్లడించారు. 84 రోజులకు సంబంధించి ఆలయంలోని 13 హుండీల లెక్కింపు జరుపగా ఈ ఆదాయం వచ్చిందన్నారు. మిశ్రమ వెండి, బంగారం సీల్ చేసి హుండీలో భద్రపరిచామని వివరించారు. 130 విదేశీ కరెన్సీ వచ్చాయని తెలిపారు. జగిత్యాల దేవాదాయ శాఖ పరిశీలకులు రాజమోగిలి పర్యవేక్షణలో ఆలయ ఏఈవో గుండి హరిహరనాథ్, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, ఆలయ



సిబ్బంది, ఏఎస్సై, పోలీసు, సెక్యూరిటీ , బ్యాంక్ సిబ్బంది సమక్షంలో హుండీ లెక్కింపు జరిగిందని కార్యనిర్వహణాధికారి కాంతారావు వెల్లడించారు.



# చిత్తుగా ఓడిన దక్షిణాఫ్రికా




దక్షిణాఫ్రికా అండర్-19 జట్టుతో మూడు వన్డేల సిరీస్‌ను యువ భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. బుధవారం జరిగిన చివరి వన్డేలో టీమిండియా 233 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. భారత్ ఓపెనర్లు శతకాలతో చెలరేగడంతో సఫారీ జట్టు ముందు భారత్ భారీ టార్గెట్ ఉంచింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 393 పరుగులు చేసింది. కెప్టెన్ వైభవ్ సూర్యవంశీ (127) మరోసారి విధ్వంకర ఇన్నింగ్స్ ఆడి సూపర్ సెంచరీ సాధించాడు. అలానే మరో ఓపెనర్ ఆరోన్ జార్జ్ (118) కూడా శతకం బాదాడు. అలానే భారత బ్యాటర్లు వేదాంత్ త్రివేది (34), మహ్మద్ ఎషాన్ (28), హెనిల్ పటేల్ (19), అభిజ్ఞాన్ కుందు (21) పరుగులు చేశారు. ఓపెనర్లు వైభవ్, జార్జ్ తొలి వికెట్‌కు 227 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. తాజాగా సెంచరీతో వైభవ్ ఓ వరల్డ్ రికారు సృష్టించాడు. యూత్ వన్డే క్రికెట్‌లో సెంచరీ చేసిన అతి పిన్నవయస్కుడైన అండర్-19 కెప్టెన్‌గా ఘనత సాధించాడు. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఈ ఫీట్ అందుకు న్నాడు. ఆయుష్ మాత్రే గైర్హాజరీ కావడంతో వైభవ్ తొలిసారి సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. సౌతాఫ్రికా బౌలర్లలో సోని మూడు వికెట్లు సాధించగా.. జాసన్ రౌల్స్ 2, మైకేల్ క్రూయిస్కాంప్ ఒక వికెట్ తీసుకున్నారు. ఇక భారీ లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు.. ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. 35 ఓవర్లలో 160 పరుగులకే ఆలౌటైంది. పాల్ జేమ్స్ (41), డేనియల్ బోస్మాన్ (40), కార్న్ బోథ (36 ) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. టాప్-4 బ్యాటర్లలో ఒక్కరూ కూడా రెండంకెల స్కోరు చేయలేదు. భారత బౌలర్లలో కిషన్ కుమార్ సింగ్ 3 వికెట్లు తీశాడు. అలానే మహ్మద్ ఎనాన్ 2, హెనిల్ పటేల్, కనిష్క్ చౌహాన్, ఉదవ్ మోహన్, అంబరీష్, వైభవ్ తలో వికెట్ సాధించారు. కెప్టెన్ వైభవ్ సూర్యవంశీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు.

# ఏప్రిల్ 1 నుంచి జనగణన

**సెప్టెంబర్ 30 వరకు హౌస్ లిస్టింగ్**

**15 రోజుల ముందు సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కు అవకాశం**

**కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్**

**న్యూఢిల్లీ:** జనాభా లెక్కలు, 2027 తొలి దశ ( హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ) ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జరుగుతుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీని కోసం ప్రతి రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతం 30 రోజుల గడువును ప్రకటిస్తాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఈ నోటిఫికేషన్ ప్రకారం, 30 రోజుల హౌస్ లిస్టింగ్ ప్రారంభానికి ముం దు 15 రోజుల్లో సెల్ఫ్ ఎన్యూ మరేషన్‌కు అవకాశం ఉంటుంది. పదేండ్లకోసారి జనాభా లెక్కలను సేకరిస్తారు. 2021లో నిర్వహిం చవలసిన ఈ కార్యక్రమం కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. దేశంలోని ప్రజల సంఖ్య ను ఈ కార్యక్రమంలో సేకరిస్తారు. ఈ ప్రక్రియ రెండు దశల్లో జరు గుతుంది. మొదటి దశలో, హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు జరుగుతుంది. రెండో దశలో, జనగణన (పాపులేషన్ ఎన్యూమరేషన్) 2027 ఫిబ్రవరిలో జరుగుతుంది. హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ దశలో దేశంలోని అన్ని రకాల ఇండ్లు, కుటుంబాలు, నిర్మాణాల వివరాలను నమోదు చేస్తారు.జనగణన, 2027లో జనాభా లెక్కల సేకరణ దశలో కులాల లెక్కలను కూడా సేకరించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రకటించింది. కుల గణన 1881-1931 మధ్య కాలంలో బ్రిటిష్ పరిపాలనా కాలంలో జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనాభా లెక్కల సేకరణ నుంచి కులాలను తొలగించారు. నిరుడు ఏప్రిల్ 30న జరిగిన రాజకీయ వ్యవహారాలపై కేబినెట్ కమిటీ సమావేశంలో సెన్సస్‌లో కులగణనను చేర్చాలని నిర్ణయిం చారు. ఇది మొట్టమొదటి డిజిటల్ సెన్సస్. సుమారు 30 లక్షల మంది ఎన్యూమరేటర్లు జనాభా లెక్కలను సేకరిస్తారు.



# కల్కి-2' షూటింగ్‌కు సిద్ధం

'కల్కి 2898ఏడీ' చిత్రాన్ని ఓ విధంగా భారతీయ వెండితెర సంచలనం అని చెప్పాలి. ఎందుకంటే.. ఫ్రాంచైజీల్లో తొలిభాగం వెయ్యికోట్ల పైచిలుకు వసూళ్లను రాబట్టడం 'కల్కి 2898ఏడీ' విషయంలోనే జరిగింది. ప్రస్తుతం రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే.. ప్రభాస్ 'స్పిరిట్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. అది పూర్తయితే తప్ప ఆయన తర్వాత సినిమా గురించి ఆలోచించే పరిస్థితి లేదు. అందుకే..

'కల్కి' బృందం షెడ్యూల్స్‌లో మార్పులు చేశారని వినికిడి. కథానుగుణంగా ఈ రెండో భాగంలో కమల్‌హాసన్ పాత్ర చాలా కీలకం. ఆయన పోషించే సుప్రీం యాస్కిన్ పాత్రకి సంబంధించిన సీన్స్ సెకండ్ పార్ట్‌లో ఎక్కువగా ఉంటాయట. అందుకే దర్శకుడు నాగ్ అశ్విన్ 'కల్కి 2' షూటింగ్‌ను కమల్‌హాసన్ పాత్రతో మొదలుపెట్టబోతున్నారట. దీనికోసం కమల్‌హాసన్ నుంచి బల్క్ డేట్స్ కూడా తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. త్వరలోనే ఈ సినిమా సెట్స్‌కి వెళ్తుందని తెలిసింది. ఇందులో సుప్రీం యాస్కిన్‌గా కమల్ విశ్వరూపం చూస్తారని చిత్రబృందం చెబుతున్నది. ప్రభాస్ మినహా, మిగతా వారందరితో కమల్ కాంబినేషన్ సీన్స్ తీస్తారట. ఆల్రెడీ సీజీ వర్క్ మొదలైందట. షెడ్యూల్ ప్రకారం సినిమా టాకీ పూర్తయితే.. 2027 చివర్లో విడుదల ఉంటుందని సమాచారం.



## సరికొత్త ప్రేమకథ 'వశం'



చేతన్, కావ్య, రాజీవ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వశం'. స్వీయనిర్మాణ దర్శకత్వంలో కోన రమేష్ రూపొందిస్తున్నారు. గిరిజన ప్రాంతంతో పాటు నగర నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇదని, ఆద్యంతం ఆసక్తికరమైన మలుపులతో ఆకట్టుకుంటుందని దర్శకనిర్మాత తెలిపారు. తెలుగు, కన్నడ భాషల్లో ఫిబ్రవరిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: శంకర, సంగీతం: కిరణ్ తోటంబ్లే, నిర్మాతలు: కోన రమేష్, యెన్నంశెట్టి ఆంజనేయులు, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, కొరియోగ్రఫీ: కోన రమేష్.

# మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో

### 12న పీఎస్ఎల్వీ-సీ62 లాంచ్



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఈ ఏడాది తొలి ప్రయోగానికి సిద్ధమైంది. జనవరి 12న పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌ను లాంఛ్ చేయనుంది. ఏపీలోని శ్రీహరి కోటలోని లాంచింగ్ ప్యాడ్ నుంచి 12న ఉదయం 10.17 గంటలకు ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో వెల్లడించింది. ఈ రాకెట్ ద్వారా డీఆర్డీవో రూపొందించిన ఈఓఎస్-ఎన్1 శాటిలైట్‌ను అంతరిక్షంలోకి పంపనున్నారు. అలాగే, స్పానిష్ కు చెందిన ఒక స్టార్టప్ తయారు చేసిన కిడ్ (స్ట్రెల్ ఇనిషియల్ డెమాన్ స్ట్రేటర్) అనే చిన్న ప్రయోగాత్మక పరికరాన్ని కూడా ఈ రాకెట్ మోసుకెళ్లనుంది. దీంతోపాటు ఇండియా, మారిషస్, లక్సెంబర్గ్, యూఏఈ, సింగపూర్, యూరప్, అమె రికా వంటి దేశాలు రూపొందించిన 17 చిన్న ఉపగ్రహాలు, పరికరాల్ని కూడా ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలో ప్రయోగిస్తారు. ఈ ప్రయోగాన్ని ప్రజలు నేరుగానే కాకుండా, డిజిటల్‌గా చూసేందుకు కూడా ఇస్రో ఏర్పాట్లు చేసింది. శ్రీహరికోటలోని ఎస్డీఎస్సీ షార్ వ్యూ గ్యాలరీ నుంచి నేరుగా వీక్షించే వీలుంది. ఇందుకోసం ప్రజలు ఆధార్ వంటి ఐడీల ద్వారా ఆన్ లైన్లో రిజిస్టర్ చేసుకోవచ్చు. ఇస్రో సంస్థ వరుస ప్రయోగాలతో అంతరిక్ష పరిశోధనలో దూసుకెళ్తున్న సంగతి తెలిసిందే. విదేశాలకు చెందిన ఉపగ్రహాల్ని కూడా అంతరిక్షంలో ప్రవేశపెడుతూ.. భారీ ఆదాయాన్ని తెచ్చిపెడుతూ సత్తా చాటు తోంది. గత డిసెంబర్లో ఎల్వీఎం3-36 రాకెట్ ప్రయోగించింది.

# మున్సిపల్

## ఎన్నికలపై కసరత్తు

### ఎస్ఈసీ కీలక ప్రకటన




**హైదరాబాద్, జనవరి 07:**

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనవరి12వ తేదీలోపు ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13వ తేదీన టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక జనవరి 16వ తేదీన పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది.బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్ లైన్‌లో కూడా ఓటరు నమోదు, మర్పులకు అవకాశం ఇచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బలబృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది.2026, జనవరి 12వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ..2026, జనవరి 13వ తేదీ వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం..2026, జనవరి 16వ తేదీన ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం.రాష్ట్రవ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించింది. తాజాగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది.

# సచిన్ ఇంట మోగనున్న పెళ్లి బాజాలు..

### అర్జున్ టెండూల్కర్ పెళ్లి డేట్ ఫిక్స్



భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఆయన తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. ముంబైకి చెందిన వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలైన సానియా చంధోక్‌తో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిన విషయం తెలిసిందే.అయితే, తాజాగా వీరి పెళ్లి డేట్ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మార్చిలోనే అర్జున్ -సానియా వివాహం అంగరంగ వైభవంగా జరిపించేందుకు ఇరు కుటుంబ సభ్యులు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు టాక్. పలు మీడియా నివేదికల ప్రకారం.. మార్చి 3, 4, 5 తేదీల్లో పెళ్లి వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకను అత్యంత సన్నిహితులు, బంధుమిత్రులు, కొద్దిమంది క్రికెటర్ల సమక్షంలో జరిపించేందుకు ఇరు కుటుంబాలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు.టెండూల్కర్ కుటుంబానికి కాబోయే కోడలు సానియాది వ్యాపార నేపథ్యమున్న కుటుంబం. తను సచిన్ తనయ సారాకు మంచి స్నేహితురాలు కూడా. 2020లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సానియా సొంతంగా వ్యాపారం ప్రారంభించింది. జంతు ప్రేమికురాలైన తను ముంబైలోనే మిస్టర్ పాస్ పెట్ స్పా, స్టోర్ పేరుతో ఒక బొటిక్ తెరిచింది. సారా ద్వారా అర్జున్‌కు పరిచయం అయిన సనా అతడిపై మనసు పారేసుకుంది. ఈ పేస్ గన్ సైతం ఆమెను ఇష్టపడ్డాడు.

# కలిసి ఎనిమిది ఎన్నికల్లో పోటీ చేశాం..

### డీఎంకేతో పొత్తుపై కాంగ్రెస్



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు 'ఇండియా' కూటమి సిద్ధమని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ తెలిపారు. కాంగ్రెస్, డీఎంకే కలిసే ఉన్నాయని, ఇరుపార్టీల మధ్య ఉన్న చిరకాల భాగస్వామ్యం కొనసాగుతుందని చెప్పారు. తమిళనాడులో 'ఇండియా' కూటమి భాగస్వాముల మధ్య విభేదాలున్నాయంటూ వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టివేశారు.తమిళనాడులో పొత్తుల పరిస్థితిపై బుధవారం నాడిక్కడ మీడియాతో ఆయన మట్లాడుతూ, తమిళనాడు తమకు కీలక రాష్ట్రమని, ఇండియా కూటమి కీలకమైన కూటమి అని అన్నారు. ఇందులో కాంగ్రెస్ భాగస్వామిగా ఉందని, డీఎంకే కీలక భాగస్వామి అని చెప్పారు. తాము కలిసికట్టుగా 8 ఎన్నికల్లో పోటీ చేశామని, కాంగ్రెస్‌కు డీఎంకే చిరకాల మిత్రపక్షమని తెలిపారు.సీట్ల పంపకాల విషయంలో విభేదాలున్నట్టు వస్తున్న వార్తలపై మాట్లాడుతూ, పొత్తుల విషయంలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలనే విషయాన్ని తాము గుర్తించామన్నారు. సీట్ల కోసం సంప్రదింపులు సాధ్యమైనంత త్వరగా పూర్తికావాలని కాంగ్రెస్ నేతలు కోరుకుంటున్నారని, ఎలాంటి జాప్యం జరిగినా పొత్తులపై అపోహలు తలెత్తే అవకాశం ఉండవచ్చని అన్నారు.తమిళనాడులో బీజేపీ రాజకీయ వ్యూహంపై ఠాగూర్ విమర్శలు గుప్పించారు. ప్రాంతీయ పార్టీలను బలహీనపరిచి తమ ఉనికిని పటిష్టం చేసుకోవడమే బీజేపీ వ్యూహమని అన్నారు. ఏదోవిధంగా తమిళనాడులో అడుగుపెట్టాలని బీజేపీ అనుకుంటోందన్నారు. 'ముందు మీతో స్నేహం చేస్తారు. క్రమంగా మీ ఓట్లు తమవైపు తిప్పు కుంటారు. ఆ తర్వాత మీకు ఉనికి లేకుండా చేస్తారు. అన్నాడీఎంకేతో బీజేపీ ఇప్పుడు ఇదే విధానాన్ని తమిళనాడులో అనుసరిస్తోంది' అని విమర్శించారు.